: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 39 | 04-07-2022 | పుటలు : 4


## జాతీయ విద్యా విధానం అమలుకు కృషి చేస్తాం



వీసీ సదస్సులో హాజరైన వీసీ జగన్నాథరావు

**28.06.22 (మీడియాసెల్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో నూతన జాతీయ విద్యా విధానం అమలుకు కృషి చేస్తామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు.నూతన జాతీయ విద్యావిధానం -2020 అమలుపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లకు నిర్వహించిన రెండురోజుల సమావేశం వివరాలను వీసీ జగన్నాథరావు తెలియజేసారు. నూతన విద్యావిధానం -2020 అమలుపై 28,29 తేదీలలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో చక్కని కార్యక్రమం జరిగిందని, జాతీయ విద్యావిధానం అమలుపై పలు అంశాలను ఈ కార్యక్రమంలో చర్చించారని చెప్పారు. సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన వారికి యాక్సెస్‌ను మెరుగుపరచడం, ఆన్‌లైన్ లెర్నింగ్, భారతీయ భాషలు వంటి యాక్సెస్ ను ప్రధానంగా చర్చించారన్నారు. అలాగే మల్టీడిసిప్లినరీ మరియు హొలిస్టిక్ ఎడ్యుకేషన్, అక్రిడిటేషన్, పాలన, ర్యాంకింగ్, భారతీయ విజ్ఞాన వ్యవస్థ, ఫ్యాకల్టీ యొక్క కెపాసిటీ బిల్డింగ్ వంటి నాణ్యత అంశాలను ప్రస్తావించారన్నారు. పరిశోధన, ఆవిష్కరణ, ఇంటర్న్‌షిప్/ అప్రెంటిస్ షిప్ ద్వారా ఉపాధిని మెరుగుపరచడం, టెక్నాలజీ ఇంటిగ్రేషన్ ద్వారా విద్యను మార్చడం, అంతర్జాతీయీకరణ వంటి భవిష్యత్తు సంసిద్ధత కార్యక్రమాలతో జాతీయ విద్యావిధానాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రణాళికలు రచించారన్నారు. జాతీయ విద్యావిధానం అమలుకు తమ వంతు కృషి చేస్తామని రెండు రోజుల సదస్సులో చర్చించిన అంశాలను అమలు పరచేందుకు ప్రయత్ని స్తామన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థికి ఉపాధి కల్పించే కోర్సులను నిర్వహించడం, పరిశ్రమలతో అనుసంధానం, సామాజిక అంశాల్లో కూడా విద్యార్థులను భాగస్వా ములను చేయడం, భాషా నైపుణ్య లక్షణాల పెంపొందింపు వంటి అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతవిద్యలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని వివరించారు. విశ్వ విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే కేంద్రాలుగా రూపొందాలని ఆకాంక్షించారు. అన్ని వర్సిటీల వీసీలు తమ విశ్వవిద్యాలయాల్లో కొనసాగుతున్న విద్య , పరిశోధనాంశాలు, నూతన సంస్కరణలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారని, దానిలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇటీవల కాలంలో సాధించిన ప్రగతి నివేదికను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి సునీల్ రెడ్డి, నాగార్జున యూనివర్సిటీ వీసీ ఆచార్య పి.రాజశేఖర్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి, జె.ఎన్.టి.యు కాకినాడ డా.జి.వి.ఆర్. ప్రసాదరాజు, రాష్ట్రంలోని మిగిలిని అన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతులు, మరియు అధికారులు పాల్గొన్నారు.



ముఖ్య కార్యదర్శి శ్యామలరావుతో వీసీ జగన్నాథరావు

## విద్యార్థులలో సృజనాత్మకతను పెంచాలి

**28.06.22 (మీడియాసెల్)**
విద్యార్థులలో సహజసిద్ధమైన నైపుణ్యాలను, అభిరుచులను వెలికితీయాలని, సృజనాత్మకతను పెంపొందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఇన్నిట్యూట్ ఇన్నోవేషన్ సెల్, MHRD & AICTE సహకారంతో ఇంపాక్ట్ లెక్చర్ సిరీస్ ను గురువారం ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి మరియు వినూత్న ఆలోచనలను ఉత్పత్తి చేసే దిశగా ఉన్నత విద్యలో కార్యక్రమాలు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ (ఐఐసీ)ని ప్రారంభించడం నిజంగా స్వాగతించదగిన చర్య అని తెలిపారు. ఇటువంటి ఇన్నోవేషన్ సెల్‌లు విద్యార్థులకు కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి, వాటిని ప్రదర్శించడానికి వేదికతో నిరూపించడంలో సహాయపడతాయన్నారు. ఈ లెక్చర్ సిరీస్‌ల నిర్వహణకు MHRD మరియు AICTEచే ఎంపిక చేయబడిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇంజినీరింగ్ విద్యార్థులు అవుట్-ఆఫ్-బాక్స్ పద్ధతిలో ఆలోచించడానికి ఖచ్చితంగా సహాయం చేస్తుందన్నారు. భారతీయ విద్యలో వినూత్నత ఆత్మవిశ్వాసంతో కూడిన విద్యార్థులకు విస్తృత దృక్పథాన్ని కలిగిస్తుందని, తద్వారా మరింత వృద్ధి అవకాశాలకు దారి తీస్తుందన్నారు. తరువాత రిసోర్స్ పర్సన్లు ప్రొఫెసర్ కెవిఎస్‌జి మురళీ కృష్ణ, సివిల్ ఇంజనీరింగ్‌లో ప్రొఫెసర్, జెఎన్‌టియుకె "డిజైన్ థింకింగ్ & క్రిటికల్ థింకింగ్ ఒక ప్రాక్టీస్" అనే అంశంపై, ప్రొఫెసర్ కె నాగభూషణ్ రాజు. డైరెక్టర్, సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ & ఇంక్యుబేషన్, శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం HEIలలో ఇన్నోవేషన్ & ఎంట్రప్రెన్యూరియల్ ఎకోసిస్టమ్" అనే అంశాలపై సందేశాలనందజేసారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కోకన్వీనర్ డా.డి.అప్పలరాజు, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్, డీన్స్, ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంపాదకీయం



# మహాభారత సహస్రాబ్ది

"నన్నయ భట్టారకా! ఎన్నో పురాణాలు విన్నాను. అర్ధ ధర్మ శాస్త్రాల క్రమం తెలుసుకున్నాను. రసవత్తరమైన నాటకాలను తిలకించాను. ఏమి చేసినా తనివితీరదయ్యా! ఎప్పుడూ భారతన్నే వినాలనే కోరిక

పెరుగుతోంది. నాకు ఇష్టమైనవి ఐదు అంశాలు..దేవ పూజ,పండిత భక్తి, నిత్య దానం,సత్పురుషులతో సాంగత్యం,భారత శ్రవణాసక్తి. అందులోనూ మహాభారతం మా వంశ చరిత్ర.భారతాన్ని వినటం పుణ్యప్రదం.అనేక యాగాల ఫలప్రదం.ఎన్ని భాషల్లో, ఎంతమంది వలన ఎన్నిసార్లు విన్నా భారతమే వినాలి. కాబట్టి వేద వ్యాసుడు రచించిన సంస్కృత మహాభారతాన్ని మీ బుద్ధి బలంతో అందంగా తెలుగులో రాయవయ్యా!"

అన్నాడు రాజరాజ నరేంద్రుడు. రాజరాజు నన్నయ తల మీద పెట్టిన భారం సామాన్యమైంది కాదు. అది తన తలకు తగని బరువనీ నన్నయకు తెలుసు. అందుకనే.....

"ప్రభూ! ఆకాశంలో నక్షత్రాలను లెక్క పెట్టగలమా? సమస్త వేద సారాన్ని సాధించగలమా? ఈ మహాభారతం మహాసముద్రం.ఉప్పెన వలె విరుచుకుపడే అటువంటి సముద్రాన్ని ఈదగలమా? అది బ్రహ్మకైనా సాధ్యమేనా? అటువంటప్పుడు నాబోటివానికి ఎలా సాధ్యం?"

... ఇది నన్నయ గారి సమాధానం. నిండుకుండ తొణకదు.ఆ క్షణంలో నన్నయ వినమ్రుడైన మహోన్నతుడు.విద్యకు వినయమే ఫలం.ధీశాలి తనకు తెలిసినది అత్యల్పమే అని అంటాడు. సర్వజ్ఞుడనని గర్వపడడు.

"తమ అనుమతితో పండితుల అనుగ్రహంతో నాశక్తి మేరకు లోక ప్రయోజనం కోసమే భారతాన్ని తెలుగులో రచిస్తానని" అన్నాడు.

తెలుగులో ఉద్ధండులైన పండితులున్నారు, సామాన్య జనులు ఉన్నారు, కావ్య రస గ్రహణ దక్షులైన కవీంద్రులూ ఉన్నారు. తెలుగు మహాభారత రచనలోని అర్థయుక్తిని విమర్శించి అందరూ మెచ్చుకోవాలనే కోరికా నన్నయ గారికి ఉంది.భారతంలో గల అలంకారాలను, కవితా మాధుర్యాన్ని తనివితీరా తెలుగు ప్రజలు ఆస్వాదించాలనే ఆలోచన ఉంది.

తెలుగు ప్రజలకు ఈ విధంగా మేలు కలిగించేలా,శాశ్వతంగా నిలబడి విలసిల్లాలనే సంకల్పంతో, నారాయణభట్టు సహకారంతో నన్నయగారు తెలుగు మహాభారతాన్ని రచించారు.ఆ కవి తల్లజుని మహాభారత కావ్యం పుట్టి ఇప్పటికి వెయ్యేళ్ళయింది.

తెలుగు కవిత్వావిర్భావానికి ఇప్పుడు సహస్రాబ్ది.ఆ ఉత్సవాల్లో భాగస్వామ్యం కావడమే మన విధి.

# నన్నయ వీసీని కలిసిన ఇంటెలిజెన్స్ డిఎస్పీ అశోక్ కుమార్‌గౌడ్



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును ఉమ్మడి గోదావరి జిల్లాల ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి శ్రీ అశోక్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను కలిసి అభ్యసించిన చిరకాల మిత్రులు జగన్నాథరావు, అశోక్ కుమార్ గౌడ్ లు తమ స్నేహ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో మంచి అభివృద్ధి జరుగుతుందని డి ఎస్ పి అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నామన్నారు. విశ్వవిద్యాలయానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ మిత్రులు డీఎస్పీ శ్రీ అశోక్ కుమార్ గౌడ్ కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పనిలో ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గా అశోక్ కుమార్ గౌడ్ గుర్తింపు సాధించారని ప్రశంసించారు. అశోక్ కుమార్ గౌడ్ పీజీ అనంతరం నాగార్జున యూనివర్సిటీలో ఎంఫిల్ చేశారని, డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గా మాత్రమే కాక అధ్యాపకునిగా చక్కని మేధస్సును సంపాదించుకున్నారని చెప్పారు. త్వరలో డి ఎస్ పి అశోక్ కుమార్ గౌడ్ చే విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు చక్కని ఉపన్యాసాన్ని అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, విశ్వవిద్యాలయ జ్ఞాపికను అందజేసి అభినందించారు.

# శిక్షణ కార్యక్రమానికి గూడెం ఫిజిక్స్ విభాగం




డిఎస్‌టి నిధులతో "సైన్స్‌లో పరిశోధనా ఆవిష్కరణలను ఎక్స్‌ప్లోరింగ్ ఆన్ ఎక్స్‌పీరియన్స్-2022" (ఇఆర్ఐఎస్‌హెచ్ఇ) -2022), జూన్ 20-26, 2022లో ఎస్‌టియుటిఐ కార్యక్రమం కింద ప్రభుత్వ కళాశాల (A) రాజమండ్రిలో గీతం విశ్వవిద్యాలయం, విశాఖపట్నం సహకారంతో నిర్వహించబడింది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ తాడేపల్లిగూడెం నుండి తొమ్మిది (9) MSc (ఫిజిక్స్) 2వ సంవత్సరం విద్యార్థులు మరియు 3 ఫిజిక్స్ ఫ్యాకల్టీ డాక్టర్ కె.ఎఫ్రాయిమ్ బాబు, డాక్టర్ కెవిఎస్ఎన్.రాజు, జి..సత్యనారాయణ) హాజరయ్యారు. ప్రముఖ శాస్త్రవేత్తలు మరియు ప్రఖ్యాత సంస్థ యొక్క ప్రొఫెసర్లు, లెక్చరర్లు Invited talksకు ఆహ్వానించబడ్డారు. డా.వి.నటరాజు, సైంటిఫిక్ ఆఫీసర్- హెచ్, బిఎఆర్‌సి ముంబై ఉపన్యాసం అందించారు. భౌతిక శాస్త్రంలో పరిశోధన మరియు వివిధ Govt Organizations లో అవకాశాల పట్ల విద్యార్థులను ప్రేరేపించారు. డాక్టర్ కె.రామచంద్రరావు, ప్రిన్సిపల్, జిడిసి, చోడవరం, నానో మెటీరియల్ మరియు దాని అప్లికేషన్‌లపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ ఉపన్యాసంలో అతను ఇటీవలి పోకడలు మరియు నవీకరించబడిన/తాజా పరిశోధన అన్వేషణను వివరించాడు. ఈ లెక్చరర్ విద్యార్థులకు Ph.D వంటి తదుపరి అధ్యయనాలకు ఉపయోగపడుతుంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతాప్ కొల్లు మాగ్నెటిక్ మెటీరియల్, దాని అప్లికేషన్లు మరియు Li-ion బ్యాటరీల యొక్క latest updatesలను వివరించారు. డాక్టర్ సెంథిల్ కుమార్ పాండియన్, Asst Prof, SSN ఇంజనీరింగ్ కాలేజ్, చెన్నై, క్రిస్టల్ గ్రోత్ టెక్నిక్‌లపై అద్భుతమైన ఉపన్యాసం అందించారు మరియు అతను గ్రోత్ క్రిస్టల్‌ను చూపించారు. ప్రతిరోజూ ఉపన్యాసాలు పూర్తయిన తర్వాత, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంట్ ల్యాబొరేటరీ మరియు గవర్నమెంట్ కళాశాల, RJY. ప్రయోగాశాల లో అందుబాటులో ఉన్న వివిధ వైజ్ఞానిక పరికరాలపై విద్యార్థులకు అనుభవాన్ని అందించారు. గవర్నమెంట్ కళాశాల, RJY. ప్రయోగాల జాబితాలో ఉన్న UV-Vis, FTIR, మాగ్నెటిక్ స్టిరర్స్, UV ఛాంబర్ హాల్ ఎఫెక్ట్, ESR. లాటిస్ డైనమిక్స్ మొదలైనవి, టెక్నిక్ చేయడం ద్వారా అభ్యాసాన్ని ఉపయోగించడం ద్వారా విద్యార్థులు పైన పేర్కొన్న ప్రయోగాలపై తగిన జ్ఞానాన్ని పొందారు. చివరగా 7 రోజుల శిక్షణా కార్యక్రమం MSc (భౌతికశాస్త్రం) విద్యార్థులకు మరియు అధ్యాపకులకు చాలా ఉపయోగకరంగా ఉంది. తమకు సహకారం అందించిన ప్రిన్సిపాల్ క్యాంపస్ తాడేపల్లిగూడెం, రిజిస్ట్రార్ మరియు వైస్ ఛాన్సలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒక టీచర్ అనుభవాలు..

ఈ పుస్తకంలోని ప్రతి అంశం చదవటానికి ఎంతగానో బాగుంటుంది.ఎందుకంటే నిజాయితీగా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఒక టీచర్ కథనే 'మా పిల్లల ముచ్చట్లు'.చాలామంది నిజాయితీగా ఉద్యోగ నిర్వహణ చేయవచ్చు.కానీ ఉపాధ్యాయ వృత్తి మాత్రం అలా కాదు.ఈ వృత్తి కొన్ని వేలమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే అపురూప బాధ్యత ఈ వృత్తిదే.

కేవలం బోధనకే పరిమితం కాకుండా ఒక టీచర్ మనసున్న వ్యక్తిగా చేసిన ఉద్యోగ ప్రస్థానం ఇది.తను పనిచేస్తున్న పరిసరాలలో, పాఠశాలల్లో పసివాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, స్పందించి సమాజం దృష్టికి ఆ సమస్యను తీసుకొచ్చి పరిష్కరించిన ఒక టీచర్ విజయగాథ ఈ పుస్తకం.

**ఉపాధ్యాయ వృత్తిని ఒక సామాజిక బాధ్యతగా నిర్వర్తించేవారికి పాఠశాలలో అనేక అనుభవాలు ఉంటాయి.అందుకు ఈ పుస్తకమే ఒక సాక్ష్యం.పాఠశాలలోని పిల్లల మనస్తత్వాలను, నేపథ్యాలను అర్థం చేసుకొని పిల్లల సమగ్ర వికాసానికి కృషిచేసిన రచయిత్రి సమ్మెట ఉమాదేవి యొక్క అనుభవాల రూపమే ఈ పుస్తకం.**




బడి పిల్లలతో రోజూ కొత్తకొత్త అనుభూతులను నేర్చుకుంటూ 21 సంవత్సరాల పాటు ఎందరో పిల్లల జీవితాలను ప్రభావితం చేసిన రచయిత్రి తన జీవితాన్ని ఆదర్శవంతంగా మన కళ్ళముందు ఉంచారు.అందుకే ఈ పుస్తకం చిన్నపిల్లల విశ్వవిద్యాలయంగా చెప్పవచ్చు.రచయిత్రి ఈ పుస్తకంలో పిల్లల జీవితం, వ్యక్తిగత జీవితాలకు సంబంధించి అనేక అంశాలను చెప్పడం జరిగింది. బడిలో పిల్లలకు సంబంధించిన ఇన్ని విషయాలు ఉన్నాయన్న వాస్తవం ఈ పుస్తకం చదివితే మనకు తెలుస్తుంది. నాగరిక సమాజానికి దూరంగా కొండల నడుమ ఉన్న మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బడికి వెళ్లడం చాలా కష్టం.అయితే దానిని

ఒక సమస్యగా అనుకోకుండా ఆ అటవీ దారిలో ప్రయాణాన్ని అద్భుతమైన అనుభవంగా మార్చుకొని సానుకూల దృష్టితో చూడడం రచయిత్రి




మానవతా దృక్పథానికి నిదర్శనం.ప్రతి టీచర్ కి ఉండవలసిన అత్యుత్తమ లక్షణం ఇదే కదా!

బడిలో ప్రకృతి మధ్య ,చెట్ల మధ్య పాఠాలు నేర్చుకోవడం, మధ్యాహ్న భోజనం చేయడం వంటి వాటిని మెచ్చుకుంటూనే మరిన్ని తరగతి గదులు కావాలని చెప్పడం రచయిత్రి సమయస్ఫూర్తికి నిదర్శనం.అలాగే మధ్యాహ్న భోజనంలో పెట్టే గుడ్డును తీసుకొని అమ్మకి పెడదామని జేబులో దాచుకునే పిల్లలు, తన చిన్ని తమ్ముడిని అక్కున చేర్చుకునే పదేళ్ల చిన్నారిని, జెండా పండుగ నాడు సీతాకోకచిలుకల్లా తిరిగే పిల్లవాళ్ళని చూసి ఏ టీచర్ అయినా మరువగలరా.

ఈ పుస్తకంలో రచయిత్రి పిల్లలకు, బడికి సంబంధించి అనేక సూచనలు చేశారు.కోట్లకొద్దీ డబ్బుని విగ్రహాలకు ఖర్చు పెట్టే బదులు బడిలో లైబ్రరీ పుస్తకాలకు, ల్యాబ్ లకు ఖర్చుపెడితే పిల్లల మరిన్ని విషయాలు నేర్చుకుంటారని చెప్పారు.ప్రాథమిక స్థాయిలో పిల్లలు తమ ఆలోచనను చెప్పేందుకు మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని చెప్పారు.అలాగే ప్రభుత్వం చేపట్టే పల్స్ పోలియో,ఓటర్ల కార్యక్రమం,ఓజోన్ డే,ఎర్త్ డే కార్యక్రమాలకు బడిపిల్లలే ర్యాలీలు నడపాలి.వారి లేత శరీరాలు ఎండలో పడే కష్టాన్ని చూసేందుకే కష్టం.ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు అప్పగించడం అనాలోచిత చర్య కాదా అని రచయిత్రి ప్రశ్నించింది.

ప్రతీ బడిలోనూ ఉన్న టీచర్ల కొరత మిగిలిన టీచర్ల మీద ఒత్తిడిని తెస్తూ పిల్లల చదువు మీద ప్రభావం చూపిస్తుంది. బడికి కావలసిన కనీస సౌకర్యాలు మీద ప్రభుత్వం దృష్టికి సారిస్తే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తాయని ఆమె అభిప్రాయం.

మొత్తానికి ఈ పుస్తకం చదవడం ఒక అద్భుతమైన అనుభవం. ఈ పుస్తకానికి ఉన్న మరొక ప్రత్యేకత ఏమిటంటే చదువుతున్నప్పుడు మనమే ఆ పుస్తకంలో ఉన్నామా అనే భావన కలగడం.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి ఉన్నవారు చదవదగ్గ అద్భుతమైన పుస్తకమిది.

**– బి.సుశాంత్ కుమార్, బి.ఎడ్. అనూర్**

# ఫార్మా పారిశ్రామిక శిక్షణ ప్రదర్శనలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఫార్మసీ విభాగం వారు పారిశ్రామిక శిక్షణ ప్రదర్శనలు నిర్వహించారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కరిక్యులమ్‌లో భాగంగా నాల్గవ సంవత్సరం బి. ఫార్మసీ విద్యార్థులు వేసవి సెలవుల్లో ఆంధ్రప్రదేశ్ మరియు చుట్టుపక్కల ఉన్న డాక్టర్ రెడ్డీస్, నాట్కో ఫార్మా, ఎసెన్షియా ఫార్మా, వీరస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలలో పారిశ్రామిక శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆదికవి నన్నయ క్యాంపస్‌లో ఫార్మసీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులతో కలిసి పారిశ్రామిక శిక్షణ ప్రదర్శనలు నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రొఫెసర్ కె. శ్రీ రమేష్, కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ హీరా బట్టు మరియు శ్రీ కె. నిత్యానంద్ అధ్యక్షతన నిర్వహించబడింది. విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని నాలుగో సంవత్సరం విద్యార్థులను అభినందించారు.



# ఇంక్యూబేషన్ సెంటర్‌లను ప్రోత్సహించండి

**02.07.22 (మీడియాసెల్)**

విద్యార్థులకు ప్రయోజనార్థమైన ఇంక్యూబేషన్ సెంటర్ లను ప్రోత్సహించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథారవు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో శనివారం విశ్వవిద్యాలయ అధికారులతో వీసీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విశ్వవిద్యాలయ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ ఎంవోయు లపై రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ఉన్నత ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా కార్యక్రమాలు ఉండాలని చెప్పారు. నూతన జాతీయ విద్యావిధానంలో ఇండస్ట్రీయల్ కొలబిరేషన్ కు అధిక ప్రాధన్యతనిస్తున్నారని గుర్తుచేసారు. దానికి భాగంగా జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకోవాలని, తద్వారా విశ్వవిద్యాలయాలు అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాల ద్వార విద్యార్థులకు చక్కని అవకాశాలు ఏర్పాడతాయన్నారు. యూనివర్సిటీలో ఇంక్యూబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన శిక్షణను అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. దీనిలో భాగంగా ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలు ముందుకు వస్తున్నయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, , డీన్ డా.పి.వెంకటేశ్వరరావు, ఫ్యాకల్టీ అసోసియేట్ లు డా.పి.రాజశేఖర్, డా. కీర్తి మరీట విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల నాయకులు మహ్మద్ హబీబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

# ప్రీ పిహెచ్.డి పరీక్షలు పరిశీలించిన వీసీ



**01.07,22 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంలోని ప్రీ పిహెచ్.డి పరీక్షలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. శుక్రవారం యూనివర్సిటీ క్యాంపస్ లో జరుగుతున్న పరీక్షలను పరిశీలించిన వీసీ వివరాలను తెలియజేసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ మరియు రాజమహేంద్రవరం ప్రాంగణాల్లోని ప్రీ పిహెచ్.డి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. రాజమహేంద్రవరం ప్రాంగణంలో లో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఇంజనీరింగ్ వంటి అన్ని విభాగాలకు చెందిన 72 మంది, కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో 15 మంది పరిశోధక విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు విద్యార్థులు చేసిన పరిశోధనల సామర్థ్యాలు ఈ పరీక్షల ద్వారా తెలుస్తాయన్నారు. విశ్వవిద్యాలయంలో పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేసారు.



## వన మహోత్సవ వారోత్సవాలు

జూలై 1 నుండి జూలై 7 వరకు - నన్నయవాణి

## మంచిమాట



పవిత్రత, సహనం, పట్టుదల - విజయాన్ని సాధించడానికి కావలసిన మూడు ఆవశ్యకాలు. వీటన్నిటికీ మించి కావలసింది - ప్రేమ.

Purity, patience, and perseverance are the three essentials to success and above all love.

-స్వామి వివేకానంద

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in